www.ninadam.co.in

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

గురువారం 15 ఫిబ్రవరి 2024 | తెలంగాణ ప్రాంతీయం | పేజీలు : 08



## పరకాలలో దొంగల బీభత్సం..



2



# పేదల అభ్యున్నతే లక్ష్యంగా పనిచేయాలి



## జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా

- సీఎం, రాష్ట్ర క్యాబినెట్ పర్యటనను విజయవంతం చేసిన అధికారులకు ధన్యవాదాలు
- విధి నిర్వహణలో ఒత్తిడికి గురికాకుండా ఉండాలి
- అధికారుల బదీలి నేపథ్యంలో నిర్వహించిన ఆత్మీయ వీడ్కోలు కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్

**జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి, ఫిబ్రవరి 14 నినాదం న్యూస్ :** బుధవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని మినీ సమావేశ లో రాష్ట్రంలో నిర్వహించిన బదిలీల నేపథ్యంలో బదిలీ పై వెళ్తున్న జిల్లా పంచాయతీ అధికారి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి, డివిజనల్ పంచాయతీ అధికారులు తహసిల్దార్లు, ఎంపీడీఓలకు ఏర్పాటు చేసిన ఆత్మీయ వీడ్కోలు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఉద్యోగ విధినిర్వహణలో ఎల్లప్పుడూ సమాజంలోని వెనుకబడిన ప్రజల అభ్యున్నతి దిశగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా మాట్లాడుతూ ప్రజలకు సేవలు అందించేందుకు ప్రభుత్వ విధులలో చేరుతున్నామని మనం ఎక్కడ పనిచేస్తున్న ఎల్లప్పుడూ సమాజంలో చిట్ట చివరన ఉన్న పేదల జీవితంలో మంచి మార్పు తీసుకువచ్చే విధంగా విధులు నిర్వహించాలని, వెనుకబడిన వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా సేవలు అందించాలని కలెక్టర్ సూచించారు. మన విధినిర్వహణ సమయంలో ఎంతటి లక్ష్యం ఉన్నప్పటికీ ఎప్పుడు ఒత్తిడికి గురికాకుండా ఉండాలని, మనం ఒత్తిడికి గురి కావడం వల్ల దాని ప్రభావం కిందిస్థాయి సిబ్బందిపై పడి ఆశించిన మేరలో ఫలితాలు సాధించడం కుదరదని కలెక్టర్ పేర్కొన్నారు. భూపాలపల్లి జిల్లాలో విధి నిర్వహణ సమయంలో అనేక ఇబ్బందులు లక్ష్యాలు ఎదురైనప్పటికీ వాటిని విజయవంతంగా అధిగమించామని అన్నారు. చరిత్రలో ఎప్పుడు లేని విధంగా భారీ వరదలు 2 సంవత్సరాలు వచ్చినప్పటికీ, వాటినే తట్టుకుంటూ వీలైనంత మేరకు ప్రజలను రక్షించామని అన్నారు. అసెంబ్లీ ఎన్నికలను జిల్లాలో పారదర్శకంగా శాంతియుతంగా నిర్వహించుకున్నామని అన్నారు. జిల్లాకు ముఖ్యమంత్రి , రాష్ట్ర క్యాబినెట్ అనేకమార్లు పర్యటించినప్పటికీ వాటిని విజయవంతంగా నిర్వహించుకున్నామని ఒత్తిడికి గురికాకుండా పనిచేయడం వల్లే ఇది సాధ్యమవుతుందని కలెక్టర్ తెలిపారు. భవిష్యత్తులో సైతం వారు పని చేసే జిల్లాలో సైతం తమ ప్రతిభను చుపించి అక్కడి సవాళ్లను అధిగమిస్తు మంచి ఫలితాలు సాధించాలని, వీరు ప్రారంభించిన మంచి కార్యక్రమాలు కొనసాగిస్తు , గ్రామాలను మరింత అభివృద్ధి చేసే బాధ్యతను నూతన అధికారులు సమర్ధవంతంగా నిర్వహించాలని

మిగతా2లో

ఎంపీ లాడ్స్ నిధులు, వాడకంలో

## దిగులెందుకు ?

- అసలు పెద్దపల్లికి ఎంపి ఉన్నారా ?
- ఉంటే ఎంపి ల్యాడ్స్ నిధులతో అభివృద్ధిపై శ్వేత పత్రం విడుదల చేయాలి
- 18వ లోక్ సభ జరగబోయే ఎన్నికలలో స్థానికేతరులు కాకుండా స్థానికులకు వివిధ రాజకీయ పార్టీలు ఎంపి టికెట్ కేటాయించాలి
- ఉత్తర తెలంగాణ మాల మహానాడు అధ్యక్షుడు పీక కిరణ్

వివరాలు 2లో

బల్దియాలో రెవెన్యూ (పన్నుల)

## సమస్యల మేళా

రెవెన్యూ సంబంధ సమస్యలపై 07 దరఖాస్తుల స్వీకరణ



వరంగల్ జిల్లా ప్రతినిధి పిబ్రవరి 14 (నినాదం న్యూస్): బుధవారం బల్దియా లో నిర్వహించిన రెవెన్యూ (పన్నుల) సమస్యల పరిష్కార మేళా లో కాశీబుగ్గ సర్కిల్ పరిధి కి సంబందించి 04, ఖాజీపేట సర్కిల్ పరిధి కి సంబందించి 03 దరఖాస్తులు మొత్తం గా 07 దరఖాస్తులు స్వీకరించినట్లు అదనపు కమీషనర్ అనిసుర్ రషీద్ తెలిపారు.ప్రతి బుధవారం బల్దియా ప్రధాన కార్యాలయం లో పన్నుల(టాక్స్)

మిగతా2లో



## పరకాలలో దొంగల బీభత్సం..

పరకాల, ఫిబ్రవరి 14 (నినాదం న్యూస్) : పరకాల పట్టణంలో మంగళవారం రాత్రి ఘరానా దొంగలు విభత్సాన్ని బీభత్సాన్ని సృష్టించారు . పరకాల పట్టణంలోని నగర వీధి సమీపంలో గల అనంతుల ఉమామహేశ్వర్ ఇంటిలో పెద్ద ఎత్తున దొంగతనం జరిగింది. నగదు రూపాయలతో పాటు దేవతల విగ్రహాల వద్ద పెట్టిన వెండి, బంగారం అభరణాలు అపహరణకు గురి కావడం జరిగిందని యజమాని తెలియజేశారు ఈ దొంగతనంలో. 8 లక్షల నుంచి పది లక్షల ఆస్తి అపహరణకు గురైనట్లు బాధితుడు ఉమామహేశ్వర్ తెలిపారు. సమాచారం అందుకున్న పరకాల పోలీసులు క్లూస్ టీం ను రప్పించి వేలిముద్రలు సేకరించి విచారణ చేపట్టారు. ఈ కార్యక్రమంలో క్లూస్ టీం సీఐ శ్రీధర్, పరకాల సిఐ,ఎస్ఐలు, పోలీసులు పాల్గొన్నారు.

## పేదల అభ్యున్నతే లక్ష్యంగా పని చేయాలి

(మొదటి పేజీ తరువాయి..)

ఆశిస్తున్నానని అన్నారు. బదిలీపై ఇతర జిల్లాలకు వెళ్తున్న జిల్లా పంచాయతీ అధికారి ఆశా లత, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి పురుషోత్తం, అదనపు డి.ఆర్.డి.ఒ సురేష్, డి.ఎల్.పి.ఓ సుధీర్ కుమార్, తహసిల్దార్ లు మంజుల ,సుమన్, ఎంపిడిఒ లు అనిల్, అరుంధతి శంకర్, ఆంజనేయులు, నరసింహమూర్తి ,కృష్ణవేణి సురేందర్ లు జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో భూపాలపల్లి జిల్లాలో తమ అనుభవాలను తెలియజేశారు. అంతకుముందు బదిలీపై వెళ్తున్న అధికారులతో తమకు ఉన్న అనుభవాలను తెలియజేస్తూ అధికారులు వారి అభిప్రాయాలు తెలియజేశారు.అనంతరం జిల్లా కలెక్టర్ బదిలీపై వెళ్తున్న జిల్లా అధికారులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అర్డిఒ రమాదేవి, జడ్పీ సీఈవో విజయలక్ష్మి సిపిఓ శామ్యూల్ డిపిఆర్ఓ శ్రీధర్ హార్టికల్చర్ అధికారి సంజీవరావు ఫిషరీస్ అధికారి అవినాష్ సంబంధిత అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ముత్యాలమ్మ అమ్మవారి వార్షికోత్సవ పల్లకి సేవలో పాల్గొన్న డిప్యూటీ మేయర్



కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 14 (నినాదం న్యూస్): నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ 7వ డివిజన్ 191 ఎన్టీఆర్ నగర్ కాలనీవాసుల కోరిన కోరికలు నెరవేరుస్తూ కొంగు బంగారంగా పూజలు అందుకుంటున్న శ్రీ ముత్యాలమ్మ అమ్మవారి 2వ వార్షికోత్సవ కార్యక్రమానికి డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ ముఖ్య అతిథిగా హాజరై అమ్మవారి పల్లకి సేవ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో 191ఎన్టీఆర్ శ్రీ ముత్యాలమ్మ తల్లి ఆలయ చైర్మన్ మంజునాథ్, ప్రెసిడెంట్ పూర్ణ,191 ఎన్టీఆర్ నగర్ కాలనీ ప్రెసిడెంట్ కృష్ణ,జనరల్ సెక్రటరీ పగడాల శ్రీనివాస్ రెడ్డి, శ్రీ ముత్యాలమ్మ తల్లి ఆలయ కమిటీ సభ్యులు కొండా బాబు,రామా చారీ, రాజు, బేహేరా,లక్ష్మణ్, సతీష్, దుర్గ ప్రసాద్,ఆనంద్,సురేష్ లోకేష్, వేణు గోపాల్, రాము, బాలాజీ, భక్తులు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ లాడ్స్ నిధులు, వాడకంలో దిగులెందుకు ?

- అసలు పెద్దపల్లికి ఎంపి ఉన్నారా ?
- ఉంటే ఎంపి ల్యాడ్స్ నిధులతో అభివృద్ధిపై శ్వేత పత్రం విడుదల చేయాలి
- 18వ లోక్ సభ జరగబోయే ఎన్నికలలో స్థానికేతరులు కాకుండా స్థానికులకు వివిధ రాజకీయ పార్టీలు ఎంపి టికెట్ కేటాయించాలి
- ఉత్తర తెలంగాణ మాల మహానాడు అధ్యక్షుడు పీక కిరణ్



జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 14 నినాదం న్యూస్ : రాష్ట్రంలోని లోక్‌సభ సభ్యుల (ఎంపీ)కు కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న 'ఎంపీలాడ్స్' నిధులు త్వరితగతిన వినియోగించుకోవడం లేదనే విమర్శలు ఉన్నాయని ఎంపీలు ఎప్పటికప్పుడు వీటిని వినియోగించుకోలేపోతున్నారని, ఉత్తర తెలంగాణ మాల మహానాడు అధ్యక్షుడు పీక కిరణ్ పేర్కొన్నారు. అనంతరం పీక కిరణ్ మాట్లాడుతూ కరోనా కారణంగా గత ఏడాది ఏప్రిల్‌లో ఈ పథకాన్ని నిలిపివేసిన కేంద్రం, 2021-22 ఆర్థిక సంవత్సరంలో మిగిలిన కాలం నుంచి 2025-26 వరకు పథకాన్ని కొనసాగించాలని గతంలోనే నిర్ణయించింది. అయితే రాష్ట్రం నుంచి 17వ లోక్‌సభకు ప్రాతినిధ్యం వహిస్తున్న 17 మంది ఎంపీలు తమకు వచ్చిన తొలి ఏడాది నిధులనే పూర్తిగా వినియోగించుకోకపోవడం గమనార్హం. కేంద్ర ప్రభుత్వం 1993 నుంచి 'మెంబర్ ఆఫ్ పార్లమెంట్ లోకల్ ఏరియా డెవలప్‌మెంట్ స్కీమ్ (ఎంపీలాడ్స్)'ను అమలు చేస్తోంది. దీని కింద ప్రతి ఎంపీ ఏడాదికి రూ.5 కోట్ల విలువైన పనులను సిఫారసు చేయవచ్చు. అంటే ఒక్కో లోక్‌సభ సభ్యుడు ఐదేళ్లలో రూ.25 కోట్ల విలువైన పనులకు సిఫారసు చేయవచ్చు. రాష్ట్రంలోని 17 మంది ఎంపీలకు ఏడాదికి రూ.85 కోట్లు మంజూరవుతాయి. ఐదేళ్లలో రూ.425 కోట్లు వస్తాయి. ఈ నిధులతో సంబంధిత ఎంపీ తన నియోజకవర్గ పరిధిలోని అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టాల్సి ఉంటుంది. సామాజిక ఆస్తులను సృష్టించే అభివృద్ధి పనులను సిఫారసు చేయాల్సి ఉంటుందన్నారు ఎడతెగని జాప్యంతో నిజానికి కొంతమంది ఎంపీలు సాధ్యమైనంత మేర అభివృద్ధి పనులకు సిఫారసు చేస్తున్నాకానీ, నిర్లక్ష్యం కారణంగా నిధుల వినియోగంలో పెద్ద తేడా కనిపిస్తోందని పనుల అంచనాలు, అనుమతులు, టెండర్లు, ప్రొసీడింగ్స్ వంటివి ఆటంకాలుగా పరిణమిస్తున్నాయి. దీనికి సింగిల్ విండో విధానమంటూ లేకపోవడంతో కార్యాలయాల్లో ఫైళ్లు, క్షేత్ర స్థాయిలో పనులు వేగంగా కదలడం లేదన్నారు. నోడల్ డిపార్ట్‌మెంట్లుగా వ్యవహరిస్తున్న కలెక్టరేట్లు పెద్దగా శ్రద్ధ పెట్టడం లేదని ఎంపీలూ ఎప్పటికప్పుడు సమీక్షించడం లేదన్నారు. ఎంపీల కోటా కింద ఏటా రూ.5 కోట్లు బ్యాంకు ఖాతాల్లో పడిపోతాయని, ఎంపీల నుంచి ఫలానా పనికి సిఫారసు రాగానే దాని అంచనాలు తయారు చేయాలంటూ సంబంధిత శాఖలను కలెక్టరేట్ ఆదేశిస్తుందన్నారు.

వారు అంచనాలు రూపొందించి కలెక్టరేట్‌కు పంపిస్తారని, మళ్లీ కలెక్టరేట్ నుంచి ఆ ఫైలు ఎంపీకి వెళుతుందని, అంచనాల మేరకు తన కోటా నుంచి నిధులు తీసుకోవాల్సిందిగా ఎంపీ సిఫారసు చేస్తారు. అది మళ్లీ సంబంధిత మునిసిపాలిటీ, పంచాయతీకి వెళుతుంది. వారు టెండర్లను ఆహ్వానించి పనులను అప్పగిస్తారు. కాంట్రాక్టర్లు సకాలంలో పని పూర్తి చేస్తే సరేసరి. లేదంటే ఏళ్లు గడిచిపోతాయి. ఇన్ని దశలు దాటుకుంటూ పనులు జరగాల్సి ఉన్నందున తీవ్ర జాప్యం జరుగుతోందన్నారు. ఇకా మన పెద్దపల్లి పార్లమెంటు విషయానికి వస్తె అసలు మనకు ఎంపి గారు ఉన్నరా అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి ఉంటే ఏ రోజు కూడా ప్రజల మధ్యలోకి రాదని కనీసం పార్లమెంట్ పరిధిలోని సమస్యలు పైన విన్నవిద్దమని ప్రజలు వినుతులునిద్దమన్న అయిన కనపడని పరిస్థితి ఫోను కూడా తీయని వ్యక్తిగా మిగిలిపోయారని, కేవలం వారి ప్రభుత్వం ఉన్నప్పుడు వారు ఎమ్మెల్యేలు మంత్రులు వారి అనుచరుల ఇండ్లకు కేవలం విందు, వినోదాలు, సమావేశాలకు మాత్రమే హాజరు అయ్యేదే తప్ప ప్రజల సమస్యలు ఏరోజు వారికి పట్టలేదని పీక కిరణ్ విమర్శించారు.లోకల్ ఏరియా డెవలప్‌మెంట్ స్కీమ్ (ఎంపీలాడ్స్) పథకం కింద జరిగే పనులు స్థానిక ప్రజల అవసరాలకు అనుగుణంగా ఉంటాయని పథకం ప్రారంభం నుండి, పారిశుధ్య సౌకర్యాల లభ్యత, విద్యుత్, రోడ్లు, తాగునీరు, ప్రజారోగ్యం, పబ్లిక్ లైబ్రరీ, ప్రాథమిక విద్య మరియు ఇతర కమ్యూనిటీ అభివృద్ధి కార్యక్రమాలు మొదలైన అభివృద్ధి పనులుంటయాని మరి ఇలాంటి పనులు ఎక్కడ ఎక్కడ ఖర్చు చేశారో అయిన పార్లమెంట్ పరిధిలోని ఏడు నియోజవర్గలలో ఎంత వరకు అభివృద్ధి చేసారో శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఇలాంటి ఎంపిని ఇంతవరకు మేము ఎప్పుడు చూడలేదని ప్రజలు అవేదన వ్యక్తం చేస్తున్నారని, ఇలంటి ఎంపికి మరల టికెట్ ఇస్తే అభివృద్ధి వెనక్కి పోయినట్లే అని ఆరోపించారు. ఇప్పటికైనా నెలలో జరిగే 18వ లోక్ సభ ఎన్నికలలో భాగంగా పెద్దపల్లి ఎంపి టిక్కెట్ స్థానికేతరులు కాకుండా స్థానికులైన ఎంతమంది మేధావులు యువకులు ప్రజా సంఘాల నాయకులు ఉన్నారని వారికి మాత్రమే టికెట్ కేటాయించాలని, ప్రతిసారీ లోక్ సభ ఎన్నికలలో ఎక్కడివవారినో తీసుకురావడం పార్టీలకు ఆల్వాటు గా మారిందని ఈసారైనా స్థానికులకు మాత్రమే ఇవ్వాలని రాజకీయ పార్టీలు ఆలోచన చేయాలని కిరణ్ వివిధ పార్టీలను కోరారు.

## బల్దియాలో రెవెన్యూ (పన్నుల) సమస్యల మేళా



(మొదటి పేజీ తరువాయి..)

మేళా నిర్వహిస్తున్నామని,ఇట్టి కార్యక్రమం లో నూతన ఇంటి నిర్మాణం యొక్క ఇంటి పన్ను,ఇంటి పన్ను సవరణ,ఇంటి యజమాని పేరు సవరణ,ఇంటి నెంబర్ సవరణ, ఖాళీ స్థలానికి పన్ను విధింపు,ఖాళీ స్థలం పన్ను నుండి ఇంటి పన్ను మార్పు తదితర సమస్యల పై దరఖాస్తు సమర్పిస్తే పరిష్కరిస్తామని ఈ సందర్భం గా అదనపు కమీషనర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమం లో సూపరిండెంట్ అనిల్, తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీడీవోకి శుభాకాంక్షలు తెలిపిన ఎంపీపీ, వైస్ ఎంపీపీ

గోదావరిఖని ఫిబ్రవరి 14 (నినాదం న్యూస్): బుధవారం మండల ప్రజా పరిషత్ నూతన ఎంపీడీవో గా బాధ్యతలు స్వీకరించిన అంతర్గం ఎంపీడీవో మహమ్మద్ అబ్దుల్ అలీంని అంతర్గాం ఎంపీపీ దుర్గం విజయ, వైస్ ఎంపీపీ మట్ట లక్ష్మీ మహేందర్ రెడ్డిలు మర్యాదపూర్వ కలిసి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# అమర జవాన్ల ప్రాణ త్యాగాలు వెలకట్టలేనివి

### జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పానుగంటి విష్ణువర్ధన్



**కేసముద్రం, ఫిబ్రవరి 14 (నినాదం న్యూస్)**
దేశ రక్షణ కోసం తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా విధులు నిర్వహించే అమర జవాన్ల త్యాగాలు వెలకట్టలేనివని వారి త్యాగాలను ఎల్లప్పుడూ సభ్య సమాజం స్మరించుకోవాలని నేషనల్ హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టిస్ సోషల్ సర్వీస్ ఫర్ చేంజ్ ఆఫ్ ఇండియా జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పానుగంటి విష్ణువర్ధన్ అన్నారు. బుధవారం నాడు కేసముద్రం మండల కేంద్రంలో స్థానిక అంబేద్కర్ సెంటర్లో పుల్వామా ఉగ్రదాడిలో అమరులైనటువంటి సిఆర్పిఎఫ్ జవాన్ల చిత్రపటం దగ్గర కొవ్వొత్తులు వెలిగించి నివాళులర్పించడం జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ 2019 ఫిబ్రవరి 14వ తేదీ నాడు జమ్మూ శ్రీనగర్ జాతీయ రహదారిపై దారి కాచి 40 మంది సిఆర్పిఎఫ్ జవాన్ల వాహనంపై ఉగ్ర మూకలు దాడి చేయడం హేయమైన చర్య అని అన్నారు. దేశంలో ఉధృక్త పరిస్థితులు సృష్టించి ఇలాంటి మరణ హోమానికి పాల్పడటం దుర్మార్గమని ఉగ్ర మూక దాడిలో మరణించిన జవాన్ల పవిత్ర ఆత్మలకు శాంతి చేకూరాలని వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నామని అన్నారు. ప్రస్తుత సమాజంలో యువత దేశ సేవకై సైన్యంలో చేరి తల్లిదండ్రులకు దేశానికి మంచి పేరు తీసుకురావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా బాధ్యులు కొనకటి మహేందర్ రెడ్డి .పోతుల రవీందర్. చెదుపల్లి ఎలేందర్ .బొంపల్లి రాకేష్. నాగబెల్లి వేణు. మహేందర్. శ్రీను .పాషా .ఏర్పుల అంజి. తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ భారత్ బంద్ విజయవంతం చేయాలి



**కోదాడ టౌన్, ఫిబ్రవరి 14 (నినాదం న్యూస్)**
అఖిల భారత రైతు కూలీ సంఘం, ఐఎఫ్ టి యు ఆధ్వర్యంలో, ఈ నెల 16న జరిగే పారిశ్రామిక సమ్మె,గ్రామీణ భారత్ బంద్ పోస్టర్స్ ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా అరుణోదయ జిల్లా అధ్యక్షులు ఉదయగిరి పాల్గొని మాట్లాడుతూ కేంద్రప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక, కర్షక ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా ఈనెల 16న పారిశ్రామిక సమ్మె భారత్ బంద్ కి పిలుపునివ్వడం జరిగిందన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న మోడీ ప్రభుత్వం దేశంలో దుర్మార్గమైన పాలన కొనసాగిస్తున్నదని, ఢిల్లీలో రైతాంగం కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన మూడు చట్టాలకు వ్యతిరేకంగా సుదీర్ఘ పోరాటం చేయడంతో ఆ చట్టాలను వెనక్కి తీసుకున్నారు కానీ రైతాంగానికి ఆ సందర్భంగా ఇచ్చిన హామీలను పక్కన పెట్టేశారని అన్నారు. కార్మికులు పోరాడి సాధించిన అనేక చట్టాలను కుదించి వాటిని నాలుగు కోడ్ లుగా విభజించి కార్పొరేట్ శక్తులకు బహుళ జాతి కంపెనీలకు మేలు చేసే విధంగా రూపొందించారని అన్నారు.
ప్రజా సమస్యలను పక్కనపెట్టి మతోన్మాద ఫాసిస్టు విధానాలకు ఊతం అందించే ప్రయత్నం చేస్తున్నారని, మోడీ అవలంబిస్తున్న ప్రజా కంఠక పాలనను నిరసిస్తూ జరిగే భారత్ బంద్ లో అన్నివర్గాల ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మద్దెల వెంకన్న, మద్దెల ప్రతాప్,కామల్ల అనంతరామయ్య, నరసింహారావు,వెంకటేశ్వర్లు, సూరిబాబు రాంబాబు కన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

# వసంత పంచమి సందర్భంగా ట్రినిటీ హైస్కూల్లో అక్షరాభ్యాసాలు



**చౌటుప్పల్, ఫిబ్రవరి 14 (నినాదం న్యూస్)**
చిన్నారి విద్యార్థిని విద్యార్థులకు చిన్నతనం నుంచే చదువులో రాణించాలని, ఉన్నత శిఖరాలకు ఎదగాలని తల్లిదండ్రులు చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించడం ఆనవాయితి. ఆ సరస్వతి అమ్మవారి కటాక్షంతో మంచి భవిష్యత్తుకు పునాది వేయాలని సత్సంకల్పంతో ట్రినిటి విద్యాసంస్థలు వసంత పంచమిని పురస్కరించుకొని చౌటుప్పల్ పట్టణంలోని 150 మంది చిన్నారులకు ట్రినిటి విద్యాసంస్థల డైరెక్టర్ అండ్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఉజ్జిని మంజుల, చైర్మన్ కేవీబీ కృష్ణారావు తల్లిదండ్రుల సమక్షంలో శాస్త్రోచకంగా అక్షరభ్యాసాన్ని ట్రినిటి విద్యాసంస్థల్లో నిర్వహించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ అండ్ ప్రిన్సిపల్ మంజుల మాట్లాడుతూ, సరస్వతి దేవి రాతి మీద కొలువై ఉంటుందని, లక్ష్మీదేవి పద్మం పై నీటిలో ఉంటుందని నీరు ఎటు పారితే కమలం అటే కదిలి లక్ష్మీదేవి చంచలంగా ఉంటుందని సరస్వతీ కటాక్షం ఒక్కసారి కలిగితే ఆ రాతి వలె మిమ్మల్ని విడిచిపోదని పిల్లలకు అర్థమయ్యే రీతిలో సవివరంగా వివరించారు. ఈ కార్యక్రమంలో సమన్వయకర్తలు శివరాణి, శ్రీవాణి,మంజుల,జ్యోతి, కొండమ్మ,లోవ కుమారి, స్వరూప,భార్గవి,స్వప్న,సునీత, శ్రీదేవి, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఏఎస్ రావు పరీక్షలో జయ విజయకేతనం



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 14 (నినాదం న్యూస్)**
ఏఎస్ రావు కౌన్సిల్ టాలెంట్ టెస్ట్ ఫైనల్ లెవెల్ పరీక్షలో సూర్యాపేట కు చెందిన జయ ఒలంపియాడ్ పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయిలో ర్యాంకులు సాధించారని కరస్పాండెంట్ జయ వేణుగోపాల్ తెలిపారు. 10వ తరగతి నుండి షేక్ నేహా ఆల్ ఇండియా మొదటి ర్యాంకు సాధించగా, 18 మంది విద్యార్థులు అత్యుత్తమ ర్యాంకులు సాధించారని పేర్కొన్నారు. అనంతరం విద్యార్థులను అభినందించారు.

# కోదాడ మున్సిపల్ కమిషనర్‌గా రమాదేవి బాధ్యతల స్వీకరణ



**కోదాడ, ఫిబ్రవరి 14 (నినాదం న్యూస్)**
కోదాడ మున్సిపల్ కమిషనర్‌గా అంబటి రమాదేవి బుధవారం ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పనిచేస్తున్న కమిషనర్ వెంకటేశ్వర నాయక్ బదిలీపై చౌటుప్పల్ వెళ్లడంతో ఏర్పడ్డ ఖాళీలో ఆమె నియామకమయ్యారు. గతంలో ఆమె మధిర మున్సిపల్ కమిషనర్ గా పనిచేశారు ఈ సందర్భంగా కోదాడ మున్సిపల్ సిబ్బంది ఆమె ఘన స్వాగతం పలికారు. అనంతరం కమిషనర్ రమాదేవి మాట్లాడుతూ అందరి సహకారంతో కోదాడ మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో డిఈ రమాదేవి, ఆర్వో విజయేందర్ రెడ్డి, సానిటరీ ఇన్స్పెక్టర్ యాదగిరి, మేనేజర్ రాబిన్ ,అకౌంటెంట్ హమీద్, పారా వీరయ్య ,తదితరులు అభినందించారు

# తిరుగండ్లపల్లిలో ఉచిత వైద్య శిబిరం



**చింతపల్లి, ఫిబ్రవరి 14 (నినాదం న్యూస్)**
మర్రిగూడ మండలంలోని తిరుగండ్ల పల్లి ఎక్స్ రోడ్డు వద్ద ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరాన్ని బుధవారం పెద్దాపురం ఆసుపత్రి ప్రభుత్వ వైద్యురాలు ఇందిర ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా అమె ఆయుర్వేదం ప్రాముఖ్యత ప్రజలందరికి వివరించారు. ఈ కార్యక్రమం లో మోకాళ్ళ నొప్పులు, నడుము నొప్పి, జీర్ణకోసంవ్యాధులకు, చర్మసంబంధిత వ్యాధులకు, స్త్రీలకు సంబంధిత వ్యాధులకు, ఉచితంగా పరీక్షలు నిర్వహించి, మందులు పంపిణీ చేశారు. అనంతరం ఆయుష్ ఆరోగ్య కరదీపికలను ప్రజలకు పంపిణీ చేశారు.

# అయ్యప్పస్వామి ఆలయ పునర్నిర్మాణానికి భూమిపూజ

**కరీంనగర్, ఫిబ్రవరి 14 (నినాదం న్యూస్)**
హరి హర అయ్యప్ప స్వామీ క్షేత్రానికి వచ్చే భక్తులకు వసతి సౌకర్యాలు కల్పించేందుకు దేవాలయ ప్రాంగణంలో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టామని నగర మేయర్ యాదగిరి సునీల్ రావు అన్నారు. వసంత పంచమీ పర్వదినాన్ని పురస్కరించుకొని కరీంనగర్ లోని 33 వ డివిజన్ భగత్ నగర్ జెడ్పీ క్వాటర్స్ ఆవరణలో గల హరి హర అయ్యప్ప దేవాలయాన్ని బుధవారం రోజు మేయర్ యాదగిరి సునీల్ రావు, చైడ్పీ చైర్ పర్సన్ కనుమల విజయ సందర్శించారు. స్వామీ వారికి భక్తులు విరాళంగా ఇచ్చిన నిధులతో వేద పండితులు మహేశ్వర శర్మ ఆద్వర్యంలో ఎంతో మెంట్ ఈ వో కాంతారెడ్డి సమక్షంలో వేద మంత్రోచ్చరణల మద్య ప్రత్యేక పూజలు చేసి... ఆలయ మండపం పునర్నిర్మాణం అభివృద్ధి పనులకు మేయర్ యాదగిరి సునీల్ రావు, జెడ్పీ చైర్ పర్సన్ కనుమల విజయ భూమీ పూజ చేసి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ యాదగిరి సునీల్ రావు మాట్లాడుతూ,33 వ డివిజన్ భగత్ నగర్ లో అయ్యప్ప స్వామీ, శివాలయం, వెంకటేశ్వర స్వామీ, హనుమాన్ దేవాలయాల సమాహంతో ఉన్న ఈ క్షేత్ర ప్రాంతాల్లో మంచి వాతావరణం కల్పించి... భక్తులకు అన్ని రకాల సౌకర్యాలు కల్పించేందుకు



అభివృద్ధి పనులు చేపట్టామని తెలిపారు. భక్తులు ఆలయ పునర్నిర్మాణం కోసం ముందుకు రావడంతో పర్వదినం రోజు వేద పండితుల మహేశ్వర శర్మ ఆద్వర్యంలో భూమీ పూజ పనులు చేపట్టామని తెలిపారు. ఈ ఆలయ మండపం పునర్నిర్మాణం భూమీ పూజ జరగడం, నేను ప్రాతినిధ్యం వహిస్తున్న డివిజన్ లో ఉండటం చాలా అదృష్టం గా బావిస్తున్నాని తెలిపారు. గతంలో అయ్యప్ప స్వామీ ఆలయ నిర్మాణం సమయంలో ఉన్న భక్తులకు ప్రస్తుతం వస్తున్న భక్తులకు చాలా తేడా ఉందని ఆలయానికి భక్తుల తాకిడి పెరిగిందని వచ్చే భక్తులకు వసతి సౌకర్యాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. ఆలయ మండపం ను తీర్చిదిద్దడంతో పాటు వంటశాల, నిత్యాన్నదాన వసతుల నిర్మాణం చేస్తున్నట్లు తెలిపారు. ఆలయ పునర్నిర్మాణానికి ముందుకు వచ్చిన భక్తులందరికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. వచ్చే భక్తులకు అన్ని రకాల సౌకర్యాలు కల్పించడం మా నగరపాలక సంస్థ బాధ్యత కాబట్టి ఆవరణలో ఉన్న కమ్యూనిటీ హాల్, మరుగు దొడ్ల నిర్మాణం లాంటి ఇతర ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలు ఉన్న నగరపాలక సంస్థ ద్వారా చేపడుతామని తెలిపారు. వచ్చే సంవత్సరంలోగా అభివృద్ధి పనులన్ని పూర్తి చేసి చక్కటి వాతావరణం కలిగిన ఆలయాలను నిర్మాణం చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో కాంతరెడ్డి, పూజారులు రాజయ్యా, చాణక్య, మరయు అయ్యప్ప గురు స్వాములు తదితరులు పాల్గొన్నారు.

## మహిళలకు ఉచిత మగ్గం వర్క్ శిక్షణ



**భీమదేవరపల్లి, ఫిబ్రవరి 14 (నినాదం న్యూస్)**
హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ లో నాబార్డు సహకారం తో స్పందన సేవా సొసైటీ ఆధ్వర్యంలో మహిళలకు ఉచిత మగ్గం వర్క్ శిక్షణ ఇస్తున్నట్టు సొసైటీ అధ్యక్షురాలు శ్రీమద్ శోభా రాణీ తెలిపారు. బుధవారం రోజు శిక్షణ కేంద్రాన్ని నాబార్డ్ ఎ.జి.ఎం. ఎల్ చంద్ర శేఖర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలో ఉండే మహిళల ఆర్థిక స్వాలంబనకు నాబార్డ్ కృషి చేస్తుందని అన్నారు. మగ్గం వర్క్ శిక్షణ సమయంలో మహిళలకు రోజు 50 రూపాయల చొప్పున పారితో మరియు భోజన సదుపాయం ఉంటుందని తెలిపారు. శిక్షణ అనంతరం వీరికి సర్టిఫికెట్ ఇవ్వడం జరుగుతుందని ఆ సర్టిఫికెట్ తో బ్యాంకు రుణం కూడా పొంది ఉపాధి ఏర్పరచుకోవచ్చని ఎస్బిఐ మేనేజర్ తెలిపారు.

## కోదాడ రూరల్‌గా సిఐగా రజిత రెడ్డి బాధ్యతలు స్వీకరణ...



**కోదాడ, ఫిబ్రవరి 14 (నినాదం న్యూస్)**
కోదాడ రూరల్ సిఐ గా రజిత రెడ్డి బుధవారం ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. హైదరాబాద్ లో జోన్ 2 లో విఆర్ లో ఉన్న ఆమె బదిలీల్లో భాగంగా కోదాడకు వచ్చారు. ఇక్కడ పనిచేస్తున్న సిఐ రామకృష్ణ రెడ్డి మునగాల బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా ఆమె ప్రత్యేక పూజలు నిర్వహించి బాధ్యతలు స్వీకరించారు.అనంతరం ఆమె మాట్లాడుతూ. అందరి సహకారంతో మండలం లో శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేస్తానన్నారు. కాగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన రూరల్ సిఐ ని కోదాడ రూరల్ ఎస్సై అనిల్ రెడ్డి, అనంతగిరి ఎస్సై నవీన్ కుమార్, చిలుకూరు ఎస్సై రాంబాబు గౌడ్, మేళ్లచెరువు ఎస్ఐ పరమేష్, స్థానిక సిబ్బంది ఘనంగా అభినందించారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన బిఆర్ఎస్ అసమ్మతి కౌన్సిలర్లు



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 14 (నినాదం న్యూస్)**
సూర్యాపేట బిఆర్ఎస్ పార్టీ కి చెందిన 16 మంది అసమ్మతి కౌన్సిలర్లు బుధవారం మాజీ మంత్రి రామిరెడ్డి దామోదర్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఇరిగేషన్ సివిల్ సప్లై శాఖ మంత్రి ఎన్ . ఉత్తమ్ కుమార్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి పార్టీ కండువా కప్పి స్వాగతించారు.

## ఘనంగా అవంతిపురం భూదేవి

- **శ్రీదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు.**

**మిర్యాలగూడ, ఫిబ్రవరి 14 (నినాదం న్యూస్)**
మిర్యాలగూడమండలం అవంతిపురం శ్రీ వెంకటేశ్వర స్వామి 44వ వార్షిక బ్రహ్మోత్సవాలు బుధవారం అత్యంత వైభోవోపేతంగా నిర్వహించారు. కొండపై వెలసిన శ్రీ కళ్యాణ వెంకటేశ్వరుడికి బుధవారం ఉదయం 8 గంటల నుండి సాయంత్రం వరకు విశ్వక్సేనపూజ,అభిషేకములు,నిత్య హెూమం,ఆలయ బలిహరణ, స్వామి వారి ఎదుర్కోళ్ళు, అనంతరం స్వామి వారి కళ్యాణం, బ్రహ్మోత్సవాలను వేదపండితుల పర్యవేక్షణలో ఘనంగా నిర్వహించినట్లు ఆలయ కమిటీ శాశ్వత అధ్యక్షులు డాక్టర్ టి శరత్ బాబు తెలిపారు. కన్నుల పండువ లా జరిగిన స్వామివారి కల్యాణ వేడుకలలో అనంతపురం గ్రామ పరిసర ప్రాంతాల ప్రజలతోపాటు మిర్యాలగూడ నేరేడు చర్ల ప్రాంతాలనుండి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని కళ్యాణ కార్యక్రమాన్ని తిలకించారు. అనంతరం తీర్థ ప్రసాదాలను స్వీకరించి, ఆలయ కమిటీ ఏర్పాటు చేసిన అన్న ప్రసాదలను కూడా స్వీకరించారు.అదేవిదంగా శ్రీ పంచమి సందర్భంగా



ఆలయ ప్రాంగణంలో ఏర్పాటుచేసిన శ్రీ సరస్వతి అమ్మవారి జన్మదిన వేడుకలు నిర్వహిస్తున్నామని , ఈ సందర్భంగా విశేష పూజలతో పాటు చిన్నారులకు అక్షరాభ్యాసఏర్పాట్లు,అన్నదాన కార్యక్రమాలను చేశామన్నారు. 15వ తేదీ విశిష్ట పూజలతో తీర్థ ప్రసాదాల వినియోగం జరుగుతుందని ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని ఆయన కోరారు. సమావేశంలో ఆలయ ఈవో కే రామచంద్ర ప్రసాద్ తదితరులు ఉన్నారు.

# బిజెపి పార్లమెంట్ కార్యాలయం ప్రారంభించిన కాసం వెంకటేశ్వర్లు

- **యాదాద్రి జిల్లా బీజేపీ అధ్యక్షుడు**

**పాశం భాస్కర్**

భువనగిరి, ఫిబ్రవరి 14 (నినాదంన్యూస్)
భువనగిరి బైపాస్ దగ్గర బోనగిరి చిట్యాల రోడ్ లో భారతీయ జనతా పార్టీ భువనగిరి పార్లమెంట్ కార్యాలయము ప్రారంభించారు . బి జె పి కార్యాలయ ప్రారంభించడానికి ముఖ్య అతిథులుగా భాజపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ కాసం వెంకటేశ్వర్లు కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమం అనంతరం పాశం భాస్కర్ పార్టీ జిల్లా కార్యాలయంలో యాదాద్రి భువనగిరి జిల్లా నూతన అధ్యక్షులుగా బాధ్యతలు స్వీకరించడం జరిగింది. ఈ సందర్భంగా పాశం భాస్కర్ మాట్లాడుతూ పార్టీ నాకు ఇచ్చిన ఈ బాధ్యతను సక్రమంగా నిర్వర్తిస్తూ పార్టీ పెద్దలతో సంబంధాలు కలిగి ఉండి కార్యకర్తలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని, పార్టీ చేయడానికి కృషి చేస్తూ రాబోయే పార్లమెంటు ఎలక్షన్లలో స్థానిక ఎలక్షన్లో పార్టీ



అభ్యర్థుల గెలుపుకు కృషి చేస్తానని అన్నారు. మోడీ నాయకత్వంలో ముచ్చటగా మూడోసారి కేంద్రంలో భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం ఏర్పాటు కానుందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు గంగిడి మనోహర్ రెడ్డి, పార్లమెంట్ ప్రభారీ పాపారావు, మాజీ ఎంపీ బూర నర్సయ్య, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి.వి. శ్యాంసుందర్రావు, పోతంశెట్టి రవీందర్, దాసరి మల్లేశం, బంధారపు లింగస్వామి, పడమటి జగన్ మోహన్ రెడ్డి, ఏలే చంద్రశేఖర్, పోతేపాక సాంబయ్య, నకిరేకంటి మొగులయ్య, పడాల శ్రీనివాస్, మాయ దశరథ, చిక్క కృష్ణ, చందా మహేందర్, బలరాం, రాచకొండ కృష్ణ, ఉమా శంకర్ రావు,ఉడుత భాస్కర్ తదితరుల పాల్గొన్నారు.

## జిల్లాలో ప్రభుత్వ వసతి గృహాలు, ఆసుపత్రులను

# ఆకస్మికంగా తనిఖీ చేసిన హెచ్ఆర్సీ సభ్యురాలు




**నల్గొండ బ్యూరో, ఫిబ్రవరి 14( నినాదం న్యూస్ )** మూడు రోజుల నల్గొండ జిల్లా పర్యటనలో భాగంగా జాతీయ మానవ హక్కుల కమిషన్ సభ్యురాలు విజయభారతి సాయని బుధవారం గుర్రంపోడు మండల ఆదర్శ పాఠశాల, కళాశాలను, కొండమల్లేపల్లి గురుకుల పాఠశాల, నాగార్జున సాగర్ ఏరియా ఆసుపత్రి లను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల వాతావరణం, పిల్లలకి అందిస్తున్న విద్య, సౌకర్యాలు, ఆరోగ్యం, పరిసరాల పరిస్థితి, వారికి కల్పిస్తున్న వసతి, పిల్లల హక్కులు తదితర విషయాలను ఆమె పరిశీలించారు .జాతీయ మానవ హక్కుల కమిషన్ సభ్యురాలు వెంట నోడల్ అధికారి గృహ నిర్మాణ శాఖ పిడి రాజకుమార్, సిడిపిఓ హరిత, ఇతర అధికారులు ఉన్నారు.




# అమృత్ మిత్రలో ఎస్ హెచ్జీలను భాగస్వాములను చేయండి

**బల్దియా ఇంచార్జీ కమీషనర్ రాధికా గుప్తా: వివిధ విభాగాల ఉన్నతాధి కారులతో సమావేశం**



**వరంగల్ జిల్లా ప్రతినిధి పిబ్రవరి 14 (నినాదం న్యూస్):** అమృత్ మిత్ర కార్యక్రమం లో ఎస్ హెచ్ జీ (స్వయం సహాయక బృందాలు)లను భాగస్వాములను చేయాలని బల్దియా ఇంచార్జీ కమీషనర్ రాధికా గుప్తా అన్నారు. బుధవారం ప్రధాన కార్యాలయం లో వివిధ విభాగాల ఉన్నతాధి కారులతో ఏర్పాటు చేసిన సమావేశం పాల్గొని సమర్థవంతంగా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఇంచార్జీ కమీషనర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ గృహ, పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ అటల్ మిషన్ ఫర్ రిజువెనేషన్ అండ్ అర్బన్ ట్రాన్స్ఫర్మేషన్ 2.0 (అమృత్ 2.0) కార్యక్రమం లో భాగం గా మహిళల కోసం నీరు, మహిళలకు నీరు అంశం ప్రధాన ఇతి వృత్తం గా స్వచ్ఛమైన, స్థిరమైన నీటిని ప్రజలు పొందడం ఆరోగ్యం, శ్రేయస్సుతోపాటు కీలకమైన ప్రాథమిక హక్కులతో పాటు, సస్టైనబుల్ డెవలప్మెంట్ (సుస్థిర లక్ష్యాల్లో) బాగంగా 2030 నాటికి ఈ ఛాలెంజ్ ద్వారా నీటి సమస్యను ఎదుర్కొనే వ్యక్తుల సంఖ్యను గణనీయంగా తగ్గించాలనే ఉద్దేశ్యంతో పెరుగుతున్న నీటి కొరత సమస్యను పరిష్కరించడం కోసం, ఎఫ్ ఎస్ టి పి ల, ఎస్ టి పి లు,పార్క్ ల నిర్వహణను ఎస్హెచ్జీ బృందాలకు అందించాలని ప్రభుత్వం సంకల్పించడం జరిగిందని, ఇట్టి నేపద్యంలో నిర్వహించే సేవల ఆధారంగా ప్రతి సం.బల్దియాకు రూ 2 నుండి రూ 10 లక్షల వరకు అందజేస్తారని, దీని కోసం సూచించిన వివిధ విభాగాలకు చెందిన అధికారులను, టిఎల్ఎఫ్లను భాగస్వాములను చేసి కమిటీ ఏర్పాటు చేసి సమర్థవంతంగా నిర్వహించేలా ప్రణాళికలు తయారు చేయాలని, ప్రాజెక్ట్లో భాగంగా ఎస్ హెచ్ జీ సభ్యులు నగర వ్యాప్తంగా నీటి శాంపిల్ ల సేకరణ, నాణ్యత పరిశీలన తో పాటు వారికి కేటాయించిన డివిజన్ లలో నీటి లీకేజీల గుర్తింపు వంటి విధులు నిర్వహించి సంబంధిత విభాగ అధికారులతో సమన్వయం చేసుకుంటూ సమస్యల పరిష్కారం లో చొరవ చూపాలని ఈ సందర్భం గా ఇంచార్జీ కమీషనర్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సిఎంహెచ్ ఓ డాక్టర్ రాజేష్, సెక్రెటరీ విజయ లక్ష్మి, హెచ్ ఓ రమేష్, టిపిఆర్ఓ కోలా రాజేష్కుమార్, ఈఈ రాజయ్య, డిఎంసిలు రజిత రాణి, రేణుక టిఎంసి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## మునగాల మండలంలో ఇద్దరు మృతి




**మునగాల, ఫిబ్రవరి 14 (నినాదం న్యూస్):** మునగాల మండల పరిధిలోని రేపాల, బరాఖత్ గూడెం గ్రామాల్లో ఇద్దరు వ్యక్తులు మృతి చెందినట్లు బుధవారం మునగాల ఎస్.ఐ బైరెడ్డి అంజిరెడ్డి విలేకరులకు తెలిపారు. ఎస్. ఐ అంజిరెడ్డి తెలిపిన ప్రకారం... రేపల గ్రామానికి చెందిన రావు పెద్దరామిరెడ్డి (48) తన ఇంటి ఎదురుగా ఉన్న మన్నెమ్మ ఇంట్లో కరెంట్ రిపేర్ చేస్తుండగా విద్యుత్ షార్ట్ సర్క్యూట్ అయి రామిరెడ్డి మృతి చెందినట్లు, అదేవిధంగా బరాఖత్ గూడెం గ్రామానికి చెందిన మండవ నరసయ్య గత కొంతకాలంగా అనారోగ్య సమస్యలతో బాధపడుతూ జీవితం మీద విరక్తి చెంది క్రిమిసంహారకమందు తాగాడని అనంతరం గమనించిన కుటుంబ సభ్యులు హుటాహుటిన హైదరాబాద్ గాంధీ హాస్పిటల్ కు తరలించారని... చికిత్స పొందుతూ మండల నరసయ్య మృతి చెందాడని తెలిపారు. ఈ మేరకు రేపాల గ్రామానికి చెందిన రామిరెడ్డి భార్య,బరాఖత్ గూడెం గ్రామానికి చెందిన మండవ నరసయ్య భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్.ఐ అంజిరెడ్డి తెలిపారు.

## నల్లగొండ జిల్లా అడిషనల్ ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన రాములు నాయక్



**నల్గొండ బ్యూరో, ఫిబ్రవరి 14( నినాదం న్యూస్):** నల్లగొండ జిల్లా నూతన అడిషనల్ ఎస్పీగా బి.రాములు నాయక్ బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు అడిషనల్ ఎస్పీగా సంగారెడ్డిలో పని చేస్తూ నల్లగొండ అడిషనల్ ఎస్పీ (పరిపాలన అధికారిగా)నేడు బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో జిల్లాలో వివిధ స్థాయిలో వివిధ ప్రాంతాల్లో పనిచేసిన అనుభవం ఉన్నందున జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు పని చేస్తూ ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పట్ల, శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తానని పేర్కొన్నారు.

## మల్యాల ఎంపీడీఓగా స్వాతి బాధ్యతలు...



**మల్యాల, ఫిబ్రవరి 14 (నినాదం న్యూస్ ):** మల్యాల ఎంపీడీఓగా ఏ. స్వాతి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేస్తున్న వెంకటేశంను జిల్లాలోని సారంగాపూర్ మండలంకు బదిలీ చేయగా, కరీంనగర్ జిల్లా గన్నేరువరం మండలంలో పనిచేస్తున్న స్వాతిని మల్యాలకు బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు బాధ్యతలు చేపట్టిన నూతన ఎంపీడీఓ స్వాతిని సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

# ఆర్.టి.ఐ, హెచ్ఆర్సీ కమిషనర్లను వెంటనే నియమించాలి

**- ఎన్ హెచ్ ఆర్ సి రాష్ట్ర కమిటీ మెంబర్ ఒడేటి చంద్రశేఖర్ రెడ్డి**

**-ప్రజాసమస్యలను నీరుగార్చడానికే జాప్యం చేస్తున్నారంటూ ఆవేదన**



**రామగిరి ఫిబ్రవరి 14 (నినాదం న్యూస్):** భారత రాజ్యాంగం కల్పించిన పేద ప్రజల బ్రహ్మాస్త్రమైన సమాచార హక్కు చట్టం (ఆర్టిఐ) రాష్ట్ర కమిషనర్ ను మానవ హక్కుల ఉల్లంఘన జరగకుండా చూడాల్సిన మానవ హక్కుల కమిషన్ హెచ్ఆర్సీలో కమిషనర్లను వెంటనే నియమించాలని జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్ హెచ్ ఆర్ సి) రాష్ట్ర కమిటీ మెంబర్ ఒడేటి చంద్రశేఖర్ రెడ్డి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. రామగిరి మండల కేంద్రం లో ఎస్.శ్రీనివాస్ మండల అధ్యక్షుడు అధ్యక్షతన రాష్ట్ర ఈసీ సభ్యులు ఒడేటి చంద్రశేఖర్ రెడ్డి లతో కలిసి ఏర్పాటుచేసిన సమావేశంలో రాష్ట్ర ఈసీ మెంబర్ ఒడేటి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వ కాలం నుండి రాష్ట్ర సమాచార హక్కు చట్టం శాఖలో కమిషనర్ లేక సెక్షన్ 19(3) ప్రకారం పరిష్కరించవలసిన సమస్యలు, దరఖాస్తులు ఎన్నో పెండింగ్లో ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. మానవ హక్కుల ఉల్లంఘన, అధికార దుర్వినియోగాలు జరిగినప్పుడు ఏకైక పరిష్కార కేంద్రమైన హెచ్ఆర్సిలో కూడా కమిషనర్లను నియమించకపోవడం హక్కులను కాలరాయడమేనని అన్నారు. ప్రభుత్వ పాలన వ్యవస్థలో ప్రతి భారత పౌరుడు సామాజిక బాధ్యతగా అవినీతి అక్రమాలను నిరోధించడానికి పేద ప్రజలకు ఆర్టీఐ మరియు హెచ్ఆర్సీ ల ఆవశ్యకత ఎంతో ఉందని డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య స్పష్టం చేశారు. గత ప్రభుత్వ పాలన కాలంలో లోటుపాట్లను కప్పిపుచ్చడానికే ఈ రెండు శాఖలను నిర్వీర్యం చేశారని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. కాబట్టి నూతనంగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఈ రెండు శాఖలలో కమిషనర్లను నియమించాలని ఒడేటి చంద్రశేఖర్ రెడ్డి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. అవసరమైతే 33 జిల్లాల నుంచి జాతీయ మానవ హక్కుల కమిటీ ఆధ్వర్యంలో ప్రజా విజ్ఞప్తులను ప్రభుత్వానికి తెలియజేస్తామని స్పష్టం చేశారు. సమర్ధులైన రిటైర్డ్ జడ్జిలను ఈ రెండు శాఖలకు కమిషనర్లుగా నియమించాలని ప్రభుత్వాన్ని కోరారు.

## రామగిరి ఎస్సైగా విశిష్ట సేవలు అందించిన కటికే రవి ప్రసాద్



**రామగిరి ఫిబ్రవరి 14 (నినాదం న్యూస్)** రామగుండం కమిషనరేట్ పరిధిలోని రామగిరి పోలీస్ స్టేషన్లో మూడు సంవత్సరాలగా రామగిరి ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన కటికే రవి ప్రసాద్ తన విధి నిర్వహణలో అంకిత భావంతో పనిచేస్తూ రామగిరి మండలం లో విశిష్ట సేవలందించారు. రానున్న పార్లమెంటు ఎన్నికలలో భాగంగా జరిగిన బదిలీలలో రామగిరి ఎస్సైగా పనిచేస్తున్న రవి ప్రసాద్ ను రామగుండం విఆర్‌కు బదిలీ చేశారు రామగిరి మండలం లో పనిచేసిన సమయంలో నిష్పక్షపతంగ పనిచేస్తూ పలువురి మన్ననలు పొందారు.గడిచిన అసెంబ్లీ ఎన్నికలలో ఎలాంటి గొడవలకు తావు లేకుండా నిష్పక్షపతంగా ఎన్నికలు జరిగేలా తన సిబ్బందితో కలిసి నిత్యం పర్యవేక్షిస్తూ తన విధులు నిర్వహించి పలువురు ప్రజాప్రతినిధులు ఉన్నతాధికారుల ప్రశంసలు పొందారు. నూతనంగా ఏర్పడిన రామగిరి మండలంలో మూడు సంవత్సరాలు ఎస్సైగా రవి ప్రసాద్ కొనసాగి అందరికి అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కరించడంలో తన వంతు కర్తవ్యం సక్రమంగా నిర్వహించి ప్రజల మన్ననలు పొందారు రామగిరి ఎస్సైగా పనిచేసిన కటికే రవి ప్రసాద్ సేవలు మరువలేనివని రామగిరి ప్రాంత ప్రజలు ప్రజాప్రతినిధులు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.

## విధులకు హాజరు కండి లక్ష్య సాధనలో సహకరించండి

### సంస్థ ఛైర్మన్ ఎండీ శ్రీ ఎన్.బలరామ్ విజ్ఞప్తి



**రామగిరి ఫిబ్రవరి 14 (నినాదం న్యూస్)** సింగరేణి సంస్థ లో కొన్ని కార్మిక సంఘాలు వివిధ డిమాండ్లతో ఫిబ్రవరి 16వ తేదీన దేశ వ్యాప్తముగా ఒకరోజు సార్వత్రిక సమ్మెకు పిలుపునిస్తూ, ఆ సమ్మెలో లో సింగరేణి కార్మికులుకూడా పాల్గొనాలని పిలుపునిచ్చాయని, కానీ ఈ సమ్మె డిమాండ్లలో అత్యధికం సింగరేణి కార్మికులకు సంబంధించినవి కావు అని, సింగరేణి యజమాన్యం తీర్చగలిగినవి కూడా కావు అని, మన సింగరేణి సంస్థ పరిధిలోని సమస్యలు చర్చల ద్వారా పరిష్కరించుకునే అవకాశం ఉండని అటువంటప్పుడు మన కార్మికులు ఈ సమ్మెలో పాల్గొనవలసిన అవసరం ఉందా అని ఒక సారి ఆలోచించండి అని సంస్థ ఛైర్మన్ మరియు ఎండీ శ్రీ ఎన్.బలరామ్ పత్రికా ప్రకటనలో భాగముగా కార్మికులను విజ్ఞప్తి చేశారు. ఇప్పటికే వివిధ కారణాల వలన ఈ ఆర్థిక సంవత్సరం లో నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి మరియు ఓవర్ బర్డెన్ తొలగింపు లలో కొంత వెనకబడి ఉన్నామని, ఈ సమయంలో లక్ష్యసాధనకు ప్రతిరోజు సాధించే ఉత్పత్తికూడా ఎంతో తోడ్పాటునందిస్తుందని అదే విధముగా నిరంతరాయముగా విద్యుత్ సరఫరా జరగడానికి మనం నిర్దేశించిన ఉత్పత్తి సాదిస్తూ సహకరించాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు.మనం ఒక్కరోజు సమ్మె చేస్తే సంస్థ నష్ట పోయే ఉత్పత్తి విలువ సుమారు రూ.85 కోట్లు ఉంటుంది అని అలాగే కార్మికులు సుమారు రూ.18 కోట్ల వేతనాలు కోల్పోతారని తెలిపారు.

గత ఆర్థిక సంవత్సరం 2022-23 లో 67.14 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి, 66.69 మిలియన్ టన్నుల బొగ్గు రవాణా జరిపి రూ.2,222.46 కోట్ల రూపాయల లాభాలను ఆర్జించామని మరియు ఆ లాభాల నుండి లాభాల బోనస్, పిఎల్ఆర్ బోనస్ లు ఉద్యోగులకు చెల్లించడంతో పాటు వివిధ సంక్షేమ పథకాలను కూడా అమలుచేయడం జరుగుతున్నది తెలియజేశారు. అదే విధముగా ఈ ఆర్థిక సంవత్సరంలో ఇప్పటివరకు మనం 59.13 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తిని సాధించాం అని, మిగిలిన 47 రోజులలో లక్ష్య సాధనకై ప్రతిరోజు శ్రమించాల్సి ఉంది కావున ఫిబ్రవరి 16వ తేదీన తలపెట్టిన సార్వత్రిక సమ్మెకు దూరంగా ఉండి విధులకు హాజరయి 2023-24 ఆర్థిక సంవత్సర ఉత్పత్తి లక్ష్య సాధనకు కృషి చేయాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.

# ఓటరుగా ఫారం- 18లో నమోదు చేసుకోవచ్చు

### కలెక్టర్ దాసరి హరిచందన

**నల్గొండ బ్యూరో, ఫిబ్రవరి 14( నినాదం న్యూస్ ):** వరంగల్- ఖమ్మం -నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గానికి ఓటరుగా నమోదు చేసుకునేందుకు ఆసక్తి ఉన్నవారు ఫారం- 18 లో నమోదు చేసుకోవచ్చని జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన ఒక ప్రకటనలో తెలిపారు. ఫిబ్రవరి 24 ,2024 న ప్రచురించే గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల ముసాయిదా ఓటరు జాబితా ఆధారంగా వరంగల్-ఖమ్మం-నల్గొండ ఎమ్మెల్సీ గ్రాడ్యుయేట్ నియోజకవర్గ ఎన్నికలలో ఓటరుగా నమోదు చేసుకునేందుకు ఫిబ్రవరి 6,2024 వ తేదీని దరఖాస్తుల స్వీకరనకు చివరి తేదీగా నిర్ణయించినప్పటికీ, దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని తెలిపారు. అందువల్ల అర్హులైన వారు, ఇంకా ఓటరుగా నమోదు చేసుకోని వారు ఫారం -18 లో నమోదు చేసుకోవచ్చని తెలిపారు. ఫిబ్రవరి 6, 2024 నుండి నుండి మార్చి 14, 2024 వరకు వచ్చిన దరఖాస్తులన్నింటిని క్లెయిమ్స్, అభ్యంతరాల పరిష్కారం సమయంలో పరిష్కరించి , తుది ఓటరు జాబితా ఏప్రిల్ 4న



ప్రచురించడం జరుగుతుందని తెలిపారు. అందువల్ల అర్హులైన వారందరూ ఫారం- 18 లో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ నియోజకవర్గం లో ఓటరుగా నమోదు చేసుకోవచ్చని తెలిపారు. ఇందుకుగాను దరఖాస్తుదారు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల నియోజకవర్గ పరిధిలో నివాసి అయి ఉండాలని, నిర్ణయించిన అర్హత తేదీకి 3 సంవత్సరాల ముందుగా అవసరమైన విద్యార్హతలను కలిగి ఉండాలని, ప్రస్తుత ఓటరు నమోదు కోసం అర్హత తేదీ నవంబర్ 1, 2023 గా నిర్ణయించడం జరిగిందని తెలిపారు. అర్హులైన వారు ఫారం -18 తో పాటు ,నియమించబడిన అధికారి చే ధ్రువీకరించబడిన డిగ్రీ లేదా డిప్లమా ధ్రువ పత్రం, ప్రభుత్వ రికార్డులో నమోదు కాబడిన గ్రాడ్యుయేట్ ఉద్యోగికి గెజిటెడ్ హెడ్ ఆఫీస్ జారీ చేసిన సర్టిఫికెట్ కాపీ, సంబంధిత విశ్వవిద్యాలయం జారీ చేసిన రిజిస్టర్ గ్రాడ్యుయేట్ నమోదు చేసుకున్న రికార్డులో ధ్రువీకరించబడిన ధ్రువపత్రం,న్యాయవాదుల రోల్, మెడికల్ ప్రాక్టీషనర్, రిజిస్టర్డ్ చార్టెడ్ అకౌంట్ రిజిస్టర్, రిజిస్టర్డ్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీర్స్ ద్వారా నిర్వహించబడుతున్న ఇంజనీర్ల రిజిస్టర్ మొదలైనవి లేదా యూనివర్సిటీ రిజిస్ట్రార్,యూనివర్సిటీ అనుబంధంగా ఉన్న కాలేజీ ప్రిన్సిపాల్ లేదా వారు చదివిన కాలేజీ డిపార్ట్మెంట్ నుండి పొందిన సర్టిఫికెట్ , సంబంధిత విశ్వవిద్యాలయం లేదా సంస్థ ద్వారా జారీ చేయబడిన నకలు ను జిల్లాకు చెందిన నియమించబడిన అధికారిచే ధ్రువీకరించబడిన ధ్రువపత్రం జత చేయాలని తెలిపారు. దరఖాస్తుదారు ఎలెక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ లేదా సంబంధిత అసిస్టెంట్ ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ సరైనదిగా భావించి సంతృప్తి చెందే విద్యార్హతను కలిగి ఉన్న డాక్యుమెంటరీని సమర్పించాలని ఆమె తెలిపారు.

# ఒక్క క్షణం.. ఆలోచించండి

### అవగాహన కల్పించినా మారని వాహనదారులు

### కేసముద్రం టౌన్ లో ఏస్ ఐ వంశీధర్ ఆవేదన





**కేసముద్రం ఫిబ్రవరి 14 (నినాదం న్యూస్):** మితిమీరిన వేగంతో అజాగ్రత్తగా వాహనాలు నడిపి రోడ్డు ప్రమాదాలకు గురై కుటుంబ సభ్యులకు తీరని దుఃఖాన్ని మిగిల్చుతున్నారు అని కేసముద్రం ఎస్ ఐ వంశీధర్ వాపోయారు. ఈ క్రమంలో రోడ్డు నిబంధనలపై ఎన్ని అవగాహన కార్యక్రమాలు నిర్వహించినా వాహనదారులు కొద్దిరోజులు మాత్రమే నిబంధనలు అనుసరిస్తూ మళ్లీ యథావిధిగా మారుతున్నారు,ఏ విషయం లోనైనా చట్టాలు కఠినంగా అమలు చేస్తే వచ్చే ఫలితాల కన్నా ప్రజలు స్వచ్ఛందంగా చట్టం పరిధిలో నడుచుకుంటేనే ఆశించిన ఫలితాలు వస్తాయి అని రోడ్డు ప్రమాదాల నివారణ కోసం ప్రతిఏటా దేశవ్యాప్తంగా రోడ్డు భద్రతా వారోత్సవాలు నిర్వహిస్తారు అని ఇందులో భాగంగా ఇప్పటికే జిల్లావ్యాప్తంగా రవాణా, పోలీస్ శాఖ ఆధ్వర్యంలో వాహనదారులకు రోడ్డు ప్రమాదాలపై కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు అని వంశీధర్ తెలిపారు.వాహనదారుల అవగాహన కార్యక్రమంలో ఈక్రింది విధంగా సూచనలు తెలియచేశారు

**జాగ్రత్తలు పాటిస్తే..**

వాహనదారులు జాగ్రత్తలు పాటిస్తే రోడ్డు ప్రమాదాలను నివారించవచ్చు. ముఖ్యంగా తాగి వాహనాలను నడిపే వారి వల్ల, ర్యాష్ డ్రైవింగ్ వల్ల జరిగే రోడ్డు ప్రమాదాలతో భారీగా ప్రాణనష్టం జరిగే ఆస్కారం ఉంటుంది. కాబట్టి తాగి వాహనాలు, ర్యాష్ డ్రైవింగ్ చేయకూడదు. 18 సంవత్సరాలు నిండిన తర్వాత రవాణా శాఖ నుంచి డ్రైవింగ్ లైసెన్స్ పొందిన తర్వాతనే వాహనాలు నడపాలి. సెల్ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడపడం వల్ల రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరిగే ఆస్కారం ఉండటంతో సెల్ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడపకూడదు. వాహనడ్రైవర్లు ఎక్కువ గంటలు వాహనాలను నడపడం వల్ల అలసిపోయి నిద్రలోకి జారుకొని అర్ధరాత్రి, తెల్లవారుజాము వరకు రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతాయి. డ్రైవర్లు అలసిపోయే వరకు ఎక్కువ గంటలు వాహనాలను నడపకూడదు పరిమితికి మించి వాహనాల్లో ప్రయాణీకులను ఎక్కించుకోకూడదు.

**స్వచ్ఛందంగా మార్పురావాలి**

రోడ్డు ప్రమాదాల నివారణ కోసం రవాణా, పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సంయుక్తంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం. రోడ్డు ప్రమాదాలు జరగకూడదంటే వాహనదారుల్లో స్వచ్ఛందంగా మార్పు రావాలి. మితిమీరిన వేగంతో వాహనాలు నడిపి రోడ్డు ప్రమాదాల్లో మరణిస్తే కుటుంబ సభ్యులకు కలిగే ఆవేదనను ప్రతి ఒక్కరు దృష్టిలో ఉంచుకోవాలి. చట్టాలను అతిక్రమించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం. అని ఎస్ ఐ వంశీధర్ తెలిపారు.

## ద్విచక్ర వాహనాన్ని ఢీ కొట్టిన కారు ఇద్దరికీ తీవ్ర గాయాలు..

**పరకాల డిసెంబర్ 14 (నినాదం న్యూస్) :** నడి కూడ మండలం ధర్మారం గ్రామ శివారులో ద్విచక్ర వాహనంపై వెళ్తున్న వారిని అతివేగంతో వచ్చి కారు ఢీకొట్టడం జరిగింది. ద్విచక్ర వాహనంపై ఉన్న ఇద్దరు భార్యాభర్తలు తీవ్ర గాయాల పాలయ్యారు. వివరాల్లోకి వెళితే వరంగల్ కు చెందిన బొల్లం రాజకుమార్ సరిత వరంగల్ నుండి చల్లగరిగే గ్రామానికి ద్విచక్ర వాహనంపై వెళుతున్న క్రమంలో ధర్మారం గ్రామ శివారులో వెనుకనుండి వస్తున్న మారుతి ఆల్టో కారు యజమాని భోగే రాజమల్లు అతివేగంతో వచ్చి ద్విచక్ర వాహనాన్ని ఒక్కసారిగా ఢీకొట్టడంతో అక్కడికక్కడే ద్విచక్ర వాహనంపై ఉన్న ఇద్దరు కుప్పకూలి తీవ్ర రక్తస్రావంతో పడిపోయారు



సంఘటన స్థలానికి చేరుకున్న పాదా చారులు పోలీస్ వారికి సమాచారం అందజేసి తీవ్ర గాయాల పాలైన వారిని ఆసుపత్రికి తరలించడం జరిగింది. సమాచారం తెలుసుకున్న ఎస్సై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టడం జరిగిందని తెలిపారు ..

# ఘనంగా తాండ్ర కుమార్ ద్వితీయ వర్ధంతి



**కేసముద్రం, ఫిబ్రవరి 14 (నినాదం న్యూస్):** యంసిపిఐ(యు) పొలిట్ బ్యూరో సభ్యులు, తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి గా బాధ్యతలు నిర్వహిస్తూ మరణించిన అమరజీవి కామ్రేడ్ తాండ్ర కుమార్ ద్వితీయ వర్ధంతి కార్యక్రమమును కేసముద్రం మార్కెట్ యార్డులో ఎం సి పిఐయు, ఏ ఐ సి టి యు ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా ఎంసీ పిఐయు పార్టీ మహబూబాద్ జిల్లా కార్యదర్శి కంచ వెంకన్న మాట్లాడుతూ కామ్రేడ్ తాండ్ర కుమార్ రంగారెడ్డి జిల్లా,గ్రేటర్ హైదరాబాద్ శేరిలింగంపల్లి మండలం, మియాపూర్ గ్రామంలో 1962లో తాండ్ర రామచంద్రయ్య, లక్ష్మమ్మ దంపతులకు ఏడవ సంతానంగా జన్మించారని,తన స్వగ్రామం మియాపూర్లో పటేల్,పట్వారిగిరికి వ్యతిరేకంగా ప్రారంభమైన తన ఉద్యమ ప్రస్థానం రాష్ట్రంలో దేశంలో ఎంసిపిఐ(యు)పార్టీని రాజకీయంగా, సైద్ధాంతితకంగా నిలబెట్టడంలో ఆయన చేసిన కృషి ఎనలేనిదని, హైదరాబాద్ మహానగరంలో పేదలకు ఇళ్ల స్థలాలు స్వాధీన పోరాటంలో అనేక నిర్బంధాలను,ప్రభుత్వ యంత్రాంగం యొక్క తప్పుడు కేసులను, కర్కశమైన పోలీస్ ధమన కాండను ఎదుర్కొన్నాడని,నిలువ నీడలేని అణగారిన ప్రజలకు నీడ కల్పించడం కోసం సాగిన వారి పోరాట మజిలీలో 42 కేసులు పెట్టబడ్డాయని,నాలుగు సార్లు జైలు జీవితం గడిపారని,అలాగే అర్ధ రహస్య జీవితాన్ని కూడా గడిపారని, ప్రజలం కోసం మరణిస్తాను తప్ప ఈ కేసులు, జైలునిర్బంధాలకు జడిసి ఉద్యమ బాటను వీడనన్నారని,ఒకవైపు ప్రభుత్వ యంత్రాంగం యొక్క తప్పుడు కేసులను,నిర్బంధాలను రియల్ ఎస్టేట్ వ్యాపారుల ఎదురుదాడులను ఎదుర్కొంటూనే కామ్రేడ్ తాండ్ర కుమార్ టేకు నరసింహనగర్,పోగుల ఆగయ్య నగర్,స్టాలిన్ నగర్,ముజఫర్ అహ్మద్ నగర్,నడిగడ్డ తాండ, సుభాష్ చంద్రబోస్ నగర్,ఓంకార్ నగర్, గోపాల్ రెడ్డి నగర్,భగత్ సింగ్ నగర్ తదితర దాదాపు 17 కాలనీలు ఏర్పాటు చేసి మహత్తర ప్రజా పోరాటాలు నడపడంలో మడమ తిప్పని ప్రజానాయకుడిగా పేరుపొందారని,ఆయన వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధులు అమర జీవులు కామ్రేడ్ మద్ది కాయల ఓంకార్,కామ్రేడ్ భీమ్ రెడ్డి నరసింహారెడ్డి పోరాటతత్వాన్ని పునికి పుచ్చుకొని తొలుత ఐక్య యువజన సమైక్య (యువైఎఫ్) రంగారెడ్డి జిల్లా కార్యదర్శిగా, ఎంసిపిఐ(యు) పార్టీ జిల్లా కార్యదర్శిగా,గ్రేటర్ హైదరాబాద్ కార్యదర్శిగా, తెలంగాణ రాష్ట్ర కార్యదర్శిగా,పార్టీ పొలిట్ బ్యూరో సభ్యునిగా,వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులుగా,కళాకారునిగా,కార్మిక నేతగా బహుళ ప్రజా పోరాటాలకు నాయకత్వం వహించారని,పలు సందర్భాలలో జరిగిన ఎన్నికలలో కార్పొరేటర్ గా,శాసనసభ సభ్యునిగా ఎంసిపిఐ(యు)అభ్యర్థి గా పోటీ చేశారని సోషలిస్టు రాజ్య స్థాపన కావాలంటే ముందుగా కమ్యూనిస్టులు ఐక్యత కావాలని,ఆ దిశగా ప్రయత్నాలు కొనసాగించాలని నూటికి 93 శాతం ఉన్న బహుజన ప్రజానీకానికి ఆర్థిక,సామాజిక రాజకీయ సమానత్వం జరగాలని,వారికి బహుజన రాజ్యాధికారం సాధించాలని తపించి మొదటి నుండి ఆయన అణగారిన ప్రజల పక్షాన ఉండి రాజకీయంగా సైద్ధాంతికంగా ప్రజలను చైతన్యం చేస్తూ వచ్చారని, అనారోగ్యంతో బాధపడుతున్నప్పటికీ సమాజమే కుటుంబం గా భావించి ఏనాడు పార్టీ కార్యక్రమాలకు, ప్రజా ఉద్యమాలకు దూరంగా ఉండలేని త్యాగ జీవి ఆయన అని అన్నారు. ఇంతే కాకుండా శేర్లింగంపల్లి ప్రాంతంలో నిలువు నీడలేని పేదలకు 17 బస్తీలను ఏర్పాటు చేసే సందర్భంగా అనేక దాడులు దౌర్జన్యాలకు కేసులను లెక్కచేయకుండా తన అనారోగ్యాన్ని సుదీర్ఘంగా వైద్యం చేయించుకుంటూ లివర్, కిడ్నీ వ్యాధితో బాధపడుతూ 2022 ఫిబ్రవరి 14 ఉదయం 9 గంటలకు సికింద్రాబాద్ లోని ఓ ప్రైవేటు హాస్పిటల్లో తుదిశ్వాస విడిచారని,ఆయన త్యాగాలను,పోరాట ఘట్టాలను మరింత స్మరిస్తూ వారి ద్వితీయ వర్ధంతి కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా యంసిపిఐ(యు) తెలంగాణ రాష్ట్ర కమిటీ ఘనంగా నిర్వహిస్తుందన అన్నారు అన్నారు. ఈకార్యక్రమంలో ఎం.సి.పి.ఐ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు జాటోత్ బిచ్చ నాయక్ మండల కమిటీ సభ్యులు ధారావత్ రమేశ్ కార్మిక సంఘం సభ్యులు సింగిరెడ్డి కర్ణాకర్ అంగోత్తు భీమ బానోతు పంతులు నాయక్ బానోత్ శ్రీను బిచ్చు గుగులోతు హేమ్లు తదితరులు పాల్గొన్నారు.

# భర్తపై అనుమానంతో..

# భార్య గొడ్డలితో దాడి



**మంచిర్యాల ప్రతినిధి ఫిబ్రవరి 14 (నినాదం న్యూస్):** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని బెల్లంపల్లి బస్తీలో కుటుంబ కలహాలతో భర్త బుర్గు శంకర్ పై భార్య లత బుధవారం అర్ధరాత్రి గొడ్డలితో దాడి చేసిన సంఘటన తీవ్ర కలకలం రేపింది.అతని పరిస్థితి విషమంగా ఉండడంతో అతని కుటుంబీకులు కరీంనగర్ లోని ప్రైవేటు ఆసుపత్రికి తరలించినట్లు వన్ టౌన్ సిఐ దేవయ్య తెలిపారు.సిఐ తెలిపిన వివరాల ప్రకారం వివాహం జరిగిన నాటి నుండి తన కోడలు అనుమానంతో తన కొడుకుతో నిత్యం గొడవపడేదని,గత కొంతకాలంగా తన కొడుకు మరొక స్త్రీతో అక్రమ సంబంధం పెట్టుకున్నాడనే అనుమానంతో తరచు గొడవపడేదని,నిన్ను చంపి నా కొడుకు బిడ్డతో సంతోషంగా ఉంటానని తన కొడుకును తన కోడలు చాలాసార్లు బెదిరించిందని బాధితుని తల్లి ఫిర్యాదు చేసిందని ఆయన తెలిపారు. 13న అర్ధరాత్రి చిన్న కొడుకు,కోడలు లత,మనవరాలు భవాని వారింట్లో పడుకొని ఉండగా అర్ధరాత్రి 2గంటలకు బార్య భర్తలు గొడవ పడ్డారని,ఈ క్రమంలో కొడుకు శంకర్ పై కోడలు లత గొడ్డలితో దాడి చేసిందని,ఈ దాడిలో అతనికి తీవ్ర గాయాలు కాగా ప్రస్తుతం అతను కరీంనగర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడని ఆయన తెలిపారు.బాధితుడి తల్లి ఫిర్యాదు మేరకు తన కొడుకుపై హత్యాయత్నం చేసిన కోడలుపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ తెలిపారు.



## కేసముద్రం మండలానికి నూతన ఎంపీడీవో

**కేసముద్రం ఫిబ్రవరి 14 (నినాదం న్యూస్):** కేసముద్రం ఎంపీడీవో గా సుహాసిని కేసముద్రం మండల కేంద్రానికి కేంద్రం ఎంపీడీవోగా సుహాసిని బాధ్యతలు స్వీకరించారు. ఖమ్మం జిల్లా తెల్లవాడు మండల నుండి బదిలీ కేసముద్రం ఎంపీడీవో గా బాధ్యతలు స్వీకరించారు.

## విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధం



**పరకాల, ఫిబ్రవరి 14 (నినాదం న్యూస్) :** నడికూడ మండల కేంద్రానికి చెందిన మహమ్మద్ హుస్సేన్ ఇల్లు బుధవారం విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో పూర్తిగా దగ్ధమైంది. బాధితుని వివరాల ప్రకారం తన ఇంటిలో బట్టలు, 20వేల నిత్యవసర విలువగల వస్తువులు అగ్నికి అవుతాయని ప్రభుత్వం తనకు న్యాయం చేయాలని కోరారు.

## జిల్లాలో డీఎస్‌పిల బదిలీలు









**మంచిర్యాల ప్రతినిధి ఫిబ్రవరి 13 (నినాదం న్యూస్):** రాష్ట్రంలో పని చేస్తున్న 95మంది డి ఎస్ పిలను బదిలీ చేస్తు డిజిపి రవిగుప్తా బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు.బెల్లంపల్లి ఎసిపిగా పనిచేస్తున్న పంతాటి సదయ్యను ఆసిఫాబాద్ డి ఎస్ పి గా,అదేవిధంగా రాజన్నసిరిసిల్ల జిల్లా ఎస్ బి లో పనిచేస్తున్న ఎ రవికుమార్ ను బెల్లంపల్లి ఎసిపి గా,కామారెడ్డి లో పని చేస్తున్న ఆర్ ప్రకాష్ ను మంచిర్యాల ఎసిపి గా,మంచిర్యాలలో పని చేస్తున్న బి తిరుపతిరెడ్డి ని ఖమ్మం రూరల్ కు,హైదరాబాద్ సిసిఎస్‌లో పనిచేస్తున్న ఆరె వెంకటేశ్వర్లు ను జైపూర్ ఎసిపి గా,జైపూర్ లో పనిచేస్తున్న మోహన్ ను డిజిపి కార్యాలయానికి బదిలీ చేస్తు ఉత్తర్వులు జారీ చేశారు.



## జిల్లా పంచాయతీ అధికారిగా నారాయణరావు

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 14 నినాదం న్యూస్ :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా పంచాయతీ అధికారిగా ఆశాలత ఇటీవల ప్రభుత్వం చేపట్టిన ఉత్తర్వులు భాగంగా బదిలీ అయింది జయశంకర్ భూపాలపల్లి జిల్లా నూతన పంచాయతీ అధికారిగా వి నారాయణరావు పదవి బాధ్యతలు చేపట్టారు ఈ మేరకు జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా పుష్పగుచ్చం అందజేసి మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు వారి వెంట డి ఎల్ పి ఓ ఎం వీరభద్రయ్యలు ఉన్నారు.

## ఎమ్మెల్సీ గ్రాడ్యుయేట్ ఓటు నమోదు చేసుకొని వారు దరఖాస్తు చేసుకోవాలి

● తొర్రూరు తహసిల్దార్ బి వినోద్ కుమార్



**తొర్రూరు ఫిబ్రవరి 14 (నినాదం న్యూస్):** ఎమ్మెల్సీ గ్రాడ్యుయేట్ ఓటు నమోదు చేసుకోని వారు ఉంటే ఆన్లైన్లో కానీ కార్యాలయానికి వచ్చి ఆఫ్లైన్లో కానీ చేసుకోవచ్చని మార్చి 14వ తేదీ వరకు స్వీకరించబడతాయని ఓటు నమోదు చేసుకొని వారు ఉంటే దరఖాస్తు చేసుకోవాలని తొర్రూరు తహసిల్దార్ బి వినోద్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. తహసిల్దార్ బి వినోద్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం ఫామ్ 18 నింపి ఆన్లైన్లో కానీ ఆఫ్లైన్లో కానీ దరఖాస్తు చేసుకోవచ్చని అన్నారు. ఆన్లైన్ చేసుకున్న ఎమ్మెల్సీ ఓటరు జాబితా ఏప్రిల్ 4వ తేదీన ఓటర్ లిస్టు ప్రచురింపబడుతుందని తెలిపారు. కావున అర్హులైన ఎమ్మెల్సీ గ్రాడ్యుయేట్ ఓటర్లందరూ నమోదు చేసుకోవాలని కోరారు.

## అమర జవాన్లకు ఘన నివాళులు

● ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్ చైర్మన్ ఆయిలి మారుతి

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 14 నినాదం న్యూస్ :** పుల్వామా ఉగ్రవాద దాడిలో భారత ఆర్మీ జవాన్లు 40 మంది వీరమరణం పొంది నేటికీ 5 సంవత్సరాలు అవుతున్న సందర్భంగా వారు మన భారతదేశానికి చేసిన సేవలను స్మరిస్తూ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ఆర్మీ జవాన్ విగ్రహం వద్ద ఘన నివాళులు అర్పించిన ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్ చైర్మన్ అయిలి మారుతి అలాగే ఈ కార్యక్రమానికి ఫౌండేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ సంబరతి జాయింట్ సెక్రెటరీ కొత్తపెల్లి రాజు, యూత్ ఇంచార్జ్ చింతగింజ రాజు, నేన్నాల రాకేష్, సుంకరి ఆకాష్, తదితర సభ్యులు పాల్గొన్నారు.



# కరాటే పోటీలలో కివి పబ్లిక్ స్కూల్ విద్యార్థులకు బంగారు, వెండి పథకాలు



**వరంగల్ జిల్లా ప్రతినిధి పిబ్రవరి 14 (నినాదం న్యూస్):** అంతర్జాతీయ స్థాయి కరాటే పోటీలలో కివి పబ్లిక్ స్కూల్ విద్యార్థుల ప్రతిభ విద్యార్థినీ, విద్యార్థులకు బంగారు, వెండి పథకాలు సాధించారు. హైదరాబాద్ సరూర్ నగర్ ఇండోర్ స్టేడియంలో ఫైటర్ మార్షల్ ఆర్ట్స్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో అంతర్జాతీయ స్థాయి కరాటే ఛాంపియన్ షిప్ 24 పోటీలను నిర్వహించడం జరిగినది. ఈ పోటీలకు గాను నాలుగు దేశాలు, 15 రాష్ట్రాల నుండి 2500 విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొనడం జరిగినది. ఇందులో తెలంగాణ రాష్ట్రం గ్రేటర్ వరంగల్ జిల్లా 40వ డివిజన్ కరీంబాద్ కివి పబ్లిక్ స్కూల్ విద్యార్థిని, విద్యార్థులకు కుమిటీ అండ్ కటస్ విభాగంలో బంగారు, వెండి పథకాలు సాధించడం జరిగినది. పథకాలు సాధించిన వారిలో ఎస్ వరుణ్ కుమిటీ విభాగంలో బంగారు పతకం, యం యొజిత్, ఎస్ యతిశ్వర్, కాటస్ విభాగంలో వెండి పథకాలు సాధించారు. పథకాలు సాధించిన విద్యార్థులను కివి పబ్లిక్ స్కూల్ కరీమాబాద్ ప్రిన్సిపాల్ దాసి సతీష్ మూర్తి, వైస్ ప్రిన్సిపాల్ అన్నదేవర ప్రవీణ్ కుమార్, పి ఈ టి లు కే రాజు (ఆర్ కే )ఎస్ ప్రకాష్,కరాటే అండ్ కిక్ బాక్సింగ్ బండారి సంతోష్, యు రణదీప్ లను అభినందించారని కివి పబ్లిక్ స్కూల్ ప్రిన్సిపాల్ దాసి సతీష్ మూర్తి తెలిపారు.

# వనదేవతలకు ఎత్తు బంగారం మొక్కులు

**భీమదేవరపల్లి ఫిబ్రవరి 14 (నినాదం న్యూస్):** ఈ నెల 21 నుంచి 24 వ తేదీ వరకు సమ్మక్క-సారలమ్మల జాతర నేపథ్యంలో భక్తులు ముందస్తు మొక్కులు తీర్చుకుంటున్నారు. ఈ మేరకు మండలంలోని ముల్కనూరు లో బంగారం (బెల్లం) కొనుగోలు చేస్తూ కనిపించారు. భక్తులు ఎత్తు బంగారం తూకం వేసుకొని ఇళ్లకు బయలుదేరారు. ఏ దుకాణం ముందు చూసినా సందడి వాతావరణం నెలకొంది. ఎత్తు బంగారం మొక్కులు చెల్లించుకునే భక్తులు తప్పనిసరిగా ఆధార్ కార్డు నంబర్ సంబంధిత దుకాణంలో ఇవ్వాల్సి ఉంటుంది అని దుకాణం యజమానులు తెలుపుతున్నారు.హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూరులోని సమ్మక్క సారలమ్మ జాతర మినీ మేడారంగా పేరుగాంచింది. ఈ జాతరకు 4 దశాబ్దల చరిత్ర ఉంది.



సమ్మక్క సారలమ్మ జాతర సమీపిస్తున్న తరుణంలో తల్లుల గద్దెల వద్ద జాతర పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలవకుండా అన్ని రకాల ఏర్పాట్లు చేస్తున్నట్లు సమ్మక్క సారలమ్మ జాతర చైర్మన్ మాడుగుల వీరస్వామి తెలిపారు.

## పారిశుద్ధ్య కార్మికులకు సన్మానం



**భీమదేవరపల్లి ఫిబ్రవరి 14 (నినాదం న్యూస్):** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం వంగరలో బుధవారం రోజు పారిశుద్ధ్య కార్యక్రమం పంచాయతీ కార్యదర్శి గుడికందుల మధు ఆధ్వర్యంలో సన్మానం చేయడం జరిగింది. గత వారం రోజులుగా జిల్లా వ్యాప్తంగా సానిటేషన్ స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్న సందర్భంగా వంగర గ్రామంలో కూడా ప్రత్యేక సానిటేషన్ కార్యక్రమాలు చేశారు. గత ఐదు సంవత్సరాలుగా గ్రామంలో గ్రామ పంచాయతీ కార్మికులు చేసిన కృషికి గాను గ్రామానికి అవార్డు కూడా రావడం జరిగిందని ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి నల్ల కౌసల్య, మాట్ల వెంకటస్వామి, సండే సుధాకర్, ఆశా కార్యకర్తలు అంగన్వాడీ టీచర్లు ఇతర గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఓట్ల అప్లైకు గడువు పెంపు

● మరిపెడ ఎమ్మార్వో సైదులు



**డోర్నకల్ ఫిబ్రవరి 14(నినాదం న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఎమ్మెల్సీ ఎన్నికలకు అర్హులైన వారు ఫిబ్రవరి 6వ తారీకు వరకు ఆన్లైన్,ఆఫ్లైన్ ద్వారా అప్లై చేసుకున్న వారికి 24వ తారీఖున ఓటర్ లిస్టు పొందుపరచడం జరుగుతుందని, అలాగే మార్చి 14వ తారీకు వరకు అర్హులైన విద్యావంతులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఫామ్ 18 లేదా ఆన్లైన్ ద్వారా అప్లై చేసుకోవాలని మరిపెడ మండల ఎమ్మార్వో సైదులు తెలిపారు.అలాగే ఏప్రిల్ 4వ తారీఖున ఓటర్ లిస్టులో పేరు రావడం జరుగుతుందన్నారు.

## దేవాలయాల అభివృద్ధికి పూర్తి సహకారం

● కార్పొరేటర్ రావుల శేషగిరి



**కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 14 (నినాదం న్యూస్) :** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం గాజులరామారం డివిజన్ లో దేవాలయాల అభివృద్ధికి తన వంతు పూర్తి సహకారం అందిస్తానని డివిజన్ కార్పొరేటర్ రావుల శేషగిరి తెలిపారు.గాజులరామారం డివిజన్ పెద్దమ్మ నగర్ లో పెద్దమ్మ తల్లి అమ్మవారి దేవాలయం పనులను కార్పొరేటర్ ముఖ్యఅతిథిగా హాజరై పనులు ప్రారంభించారు. అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ దేవాలయాల అభివృద్ధి కోసం స్థానిక ప్రజాప్రతినిధులతో పాటు ప్రజలు వారి సహకారాన్ని అందిస్తేనే సకాలంలో నిర్మాణాలు పూర్తిచేసుకుని ఉత్సవాలు జరుపుకోవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కస్తూరి బాలరాజు, కమలాకర్, పాక్స్ డైరెక్టర్ శ్రీనివాస్ యాదవ్, డివిజన్ జనరల్ సెక్రెటరీ నవాబు, మురళీకృష్ణ, మహేందర్ రెడ్డి, నవీన్, తదితర బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.